# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- మునిపల్లి ఎంపీపీ శైలజాశివశంకర్, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్

మునిపల్లి, అక్టోబర్ 27: వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని మునిపల్లి ఎంపీపీ శైలజాశివశంకర్, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొడిశెట్‌పల్లి గ్రామంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమో ద్దు అన్నారు. 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి నేడు చేస్తానని ఇస్తున్న హామీలు ప్రజలు నమ్మే పిరిస్థితిలో లేరన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇస్తే మాటపై నిలబడే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ నాయకులు పూటకో అబద్ధం చెప్పి పబ్బాం గడిపారని అన్నారు. మొసగాళ్లకే మోసం చేసే నాయకులను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నా యకులు సాయికుమార్, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శశికుమార్, యువత విభాగం మండల అధ్యక్షుడు ఆనంద్‌రావు ఉన్నారు.



బొడిశెట్‌పల్లిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

## లబ్ధిదారులకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ


సిర్గాపూర్, అక్టోబర్ 27: సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్లినిక్ డే (ఏఎన్‌సీ) కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ ప్రతిభ నిర్వహించారు. ఈ మేరకు గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు, చికిత్స చేపట్టారు. అనంతరం 15మంది లబ్ధిదారులకు 14 వారాల పాటు సరిపడ పౌష్టికాహారం కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్య జాగ్రత్తలపై సలహాలు, సూచనలిచ్చారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ నిర్మలమ్మ, ఎంపీహెచ్ఏ రాంచందర్ ఆశ వర్కర్లు, సిబ్బంది ఉన్నారు.



లబ్ధిదారులకు న్యూట్రిషన్ కిట్స్ అందజేసిన వైద్యాధికారులు

## అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కంగ్టి, అక్టోబర్ 27: ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ వాహనాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రాణాలను కాపాడుకోవాలని 108 ప్రోగాం మేనేజర్ జనార్దన్ అన్నారు. శుక్రవారం కంగ్టిలోని 108 వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనంలో కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించి, రోజువారీ వివరాలను స్థానిక ఈఎంటీ సంగ్‌శెట్టి, పైలట్ వసంత్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు, గుండెనొప్పి ఇలా ఏవైనా వచ్చిన వెంటనే 108కు కాల్ చేయాలని స్థానికులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఆయన 108 వెంట సూపర్‌వైజర్ హుస్సేన్, 102 సూపర్‌వైజర్ మహేశ్‌లు ఉన్నారు.



108 అంబులెన్స్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

## నేడు కేతకీ ఆలయం మూసివేత

ఝరాసంగం, అక్టోబర్ 27: మండలంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీసంగమేశ్వరస్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు మూసి వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి శశిధర్ శుక్రవారం తెలిపారు. తిరిగి 29వ తేది ఆదివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం భక్తులు యధావిధిగా స్వామి వారిని దర్శించుకొవచ్చని తెలిపారు.

**చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత**

మనూరు, అక్టోబర్ 27: చంద్ర గ్రహణం పురస్కరించుకొని మండల పరిధిలోని బోరంచ నల్లపోచమ్మ ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం పూజ కార్యక్రమం అనంతరం మూసివేయబడుతున్నదని తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం ఆలయాన్ని తెరుస్తారన్నారు.

## అనారోగ్యంతో సంగాపూర్ సర్పంచ్ మృతి



రాయికోడ్, అక్టోబర్ 27: మండలంలోని సంగాపూర్ గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం హైదారాబాద్‌లో ఒక ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దీంతో సంగాపూర్‌లో విషాదం అలుముకున్నది. శనివారం సంగాపూర్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతితో బీఆర్ఎస్‌కి తీరని లోటని అన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

నారాయణఖేడ్, అక్టోబర్ 27: ఈ నెల 28న శనివారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య శుక్రవారం తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రజలు 9440149896ను సంప్రదించి ఆర్టీసీ సేవలపై సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఆర్టీసీ సేవలను మరింత మెరుగైన రీతిలో నిర్వహించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిర్గాపూర్, అక్టోబర్ 27 : సిర్గాపూర్, గోసాయిపల్లి గ్రామాల్లో గ్రామీణాభివృద్ధి ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సిర్గాపూర్‌లో మండల మహిళా సమక్య అధ్యక్షురాలు సునీత వడ్లు తూకం చేసే మిషన్‌కు పూజలు చేసి కొనుగోళ్లను ప్రారంభించారు. మండలంలోని గోసాయిపల్లిలో కూడా ఐకేపీ ఆధ్వర్యంలో సీసీలు సంతోశ్, హన్మండ్లు, సాయిలు పూజలు చేసి కాంటా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.



సిర్గాపూర్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎస్ అధ్యక్షురాలు, సీసీలు

**హత్నూరలో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

హత్నూర, అక్టోబర్ 27 : మండలంలో శుక్రవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. హత్నూర, చీక్మద్దూర్, నవాబుపేట, నాగులదేవులపల్లి, దౌలాపూర్, దౌల్తాబాద్, దేవులపల్లి, చందాపూర్, గుండ్లమాచునూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా పన్యాల, కొన్యాల, మాధుర, లింగాపూర్, గోవిందరాజ్‌పల్లి, బ్రాహ్మనగూడ, సికింద్లాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి శ్రీనివాస్, ఏపీఎం దేవేందర్, ఏవో శ్రీనివాస్, ఏఈవోలు పాల్గొన్నారు.

**వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

కంగ్టి, అక్టోబర్ 27 : మండలంలోని జమ్గి(కె), బాన్సువాడ గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం ధన్‌రాజ్‌గిరి మాట్లాడుతూ రైతుల వద్దకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ వరిని రూ. 2203, కామన్ గ్రేడ్ ధాన్యాన్ని రూ. 2183 కు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అంబాజీరావు, ఐకేపీ సీసీలు రాజుపాటిల్, రేణుకా, అనుసూయ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



హత్నూర : ఐకేపీ ఆధ్వర్యంలో నవాబుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం దేవేందర్

## క్వారీ బ్లాస్టింగులతో భయాందోళన

జిన్నారం, అక్టోబర్ 27: జిన్నారం మండలం మాదారంలో కంకర క్రషర్ క్వారీలో నిత్యం బ్లాస్టింగ్ జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్లాస్టింగ్ సమయంలో భయంకరమైన శబ్దాల వలన ఇండ్లకు బీటలు పడుతున్నాయని, పేలుడు శబ్దాలతో దుమ్ముదూళీ చేరుకొని చెట్లు వాతావరణం కలుషితంగా మారుతున్నదని, ధీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు కూడా తలెత్తున్నాయని వాపోయారు. సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. కంకర క్రషర్లు క్వారీలను నిర్వహిస్తున్న వ్యక్తులపై ఇప్పటికైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు నియోజకవర్గ టీఎస్ జేఏసీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ గౌడ్ కోరారు.



క్వారీ వద్ద బ్లాస్టింగ్ చేస్తున్న దృశ్యం

**PUBLIC NOTICE**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, SANGA REDDY DISTRICT AT: ZAHEERABAD O.S No. 59 OF 2022**

Between: ...Plaintiff
Dr. P. Raghavaiah
And
Smt. Tirumala Raju Vimala & Others ...Defendants
To
1. Smt. Tirumala Raju Vimala, W/o. Surya Narayana, Major, Occ: Housewife.
2. Smt. N. Suganamma, W/o. Late Manaiah, Major, Occ: Housewife.
3. Smt. N. Nagamma, W/o. Late N. Sanjeevaiah, Major, Occ: Housewife.
4. Sri. N. Devappa, S/o. Late N. Balaiah, Major, Occ: Agriculture.
5. Sri. N. Praveen, S/o. Late Manaiah, Major, Occ: Agriculture.
6. Sri. N. Prabhakar, S/o. Late Manaiah, Major, Occ: Agriculture. ..Defendants No. 1 to 6

(Defendants Nos. 1 to 6 are R/o Islampur Village, Jharasangam Mandal, Sanga Reddy Dist).

It is intimated that the Plaintiffs have filed the above Suit O.S. No. 59 of 2022 on the file of Hon'ble Junior Civil Judge, Sanga Reddy Dist, at Zaheerabad against the Defendants herein for Perpetual Injunction. Please take Notice that the above case O.S. No. 59 of 2022 is posted on 9-11-2023 for your appearance and reply if any, please make it convenient to appear before the Court of Hon'ble Junior Civil Judge, Sanga Reddy Dist, at Zaheerabad either personally or through Advocate at 10:30 A.M on 9-11-2023 or else the matter will be the decided in your absence in accordance with law.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**U. VENKATESWARA RAO,** ADVOCATE
Counsel for the Plaintiffs
Plot No.813, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad. Cell: 9848024373.